శ్రీ ర స్తు.

శ్రీ చెన్నకేశవపరబ్రహ్మణే నమః.

పౌండరీకము.

శ్రీమద్గద్వాలసంస్థానాధిప, శ్రీమంత, మహారాజా

శ్రీ సీతారామభూపాలభూపాలశేఖర

మృగయావృత్తాంతమును దెలుపు నేకాశ్వాసప్రబంధము.

తత్సంస్థానకవియగు బ్రహ్మశ్రీ-మహారాజశ్రీ,

ఆదిపూడి - ప్రభాకరామాత్యకవిచే

విరచితము.

బ్రహ్మశ్రీ,

పండిత, పురాణం - సూర్యనారాయణతీర్థులవారిచేఁ

పరిశోధితము.

ప్రభుతిలకునాజ్ఞానుసారము

గ్రంథకర్తచే

మద్రాసు

ఆనందముద్రణాలయమున

ముద్రాపితము.

1924.

శ్రీరస్తు.

శ్రీ కేశవపరబ్రహ్మణే నమః

పౌండరీకము.

శ్రీమద్గద్వాలపురీ
క్ష్మామండలభారభరణసామాద్యత్సీతా
రామనృపాలక బాహా
క్షేమంకర చక్రధారి కేశవశౌరీ. 1

భక్తవరదుఁడ వీవు నీభక్తవరుల
కథలు విను టన సంతోషకరము నీకుఁ
గాన వినిపింతు గద్వాలమానవేంద్రు
పౌండరీకాఖ్యకృతిని బ్రబబంధసరణిః 2

ఈవు పురాణపూరుషుఁడ వేను పురాతనసత్కవీంద్రసం
భావితమార్గయానలషమాణమనోరథుఁడ రమేశ నీ
పావనమైన సత్కృపకుఁ బాత్రునిఁగా నను జేసి వాకృతిం
బ్రోవుముసత్కవీంద్రులకుఁ బ్రోవును బ్రాపును నీవ కావరే.

సీ. తనబాహుదండంబు ధరణీవధూటికి
శృంగారశుద్ధాంతసీమ గాఁగ
దనయాస్య మబ్జాసనునిపట్టమహిషికి
నింబైన కొలువుకూటంబు గాఁగఁ
దనరాజ్య మారమాతన్వీమతల్లి కం
దంబైన నాట్యరంగంబు గాఁగఁ
దనయశః కాంతికందంబంబు దిక్సతీ
వనవాటికకుఁ గుందపఙ్క్తి గాఁగ

గీ. విపులగద్వాలసామ్రాజ్యవిభవకలిత
లలితసింహాసనుండు కలాకలాప
కవితిలకదివ్యగవిభావభవమనోజ్ఞ
మూర్తి వెలయు సీతారామభూవరుండు.

చ. ఒకదిన మావిభుండు సచి
వోత్తములున్ సుహృదాప్తబాంధవ
ప్రకరము గొల్వ భాగ్యనగ
రంబున నింద్రసభన్ హసించుహా
టకమయకుడ్యగోపురవి
టంకకవాటనవీనరామణీ
యకరుచిరోన్నతాత్మభవ
నాంతరసంసదుపాంగణంబునన్.

చ. కొలువయి యుండి మ్రోలఁ దన
కుం బ్రజ సేసెడువిన్నపంబులం
దెలువమి మీఱుచిన్నగవు
చేఁ దులకించెడుమోము చిత్తముం

దలితనవనీతకోమలగు
ణంబున కద్దము గాఁగ వించు వా
రలసుఖదుఃఖముల్ మదిఁ బ
రామరిసించుచు నిట్లు వాకొనున్.

ఇభములు సూచి మోసళుల
యింపులు సూచి తదగ్ర కేతన
ప్రభలను జూచి వప్రవిక
రంబులు సూచి హయాళి సూచి సా
రభమయపుష్పవాటులప
రంపరఁ జూచి భటాళిఁ జూచి యీ
ప్రభువు లదృష్టవంతు లని
పల్కెడుపల్కులు శోచనీయముల్.

ఇందలితత్త్వ మెంతయు మ
హీతలభారము మోయునట్టిరాడ్
బృంద మెఱుంగుఁ గాక ప్రజ
యే మెఱుఁగుం దలపోయ ధారుణీ
చందనగంధితోడ సర
సంబులు రత్నవితానవిస్ఫుర
త్సుందరదందశూకముఖ
చుంబనసౌఖ్యకరంబు లెంచఁగన్.

దిగఁదీసిన గోహత్యయు
నెగఁదీసిన బ్రహ్మహత్య కీ యీరాచతెకం
బగునే యిది సౌఖ్యావహ
మగుఁ గా కతికష్టనిష్ఠురాకర మెందున్.

సీ. కరుణించి విడిచినఁ గాతరుం డగుదురు
శిక్షించుచోఁ గ్రూరచిత్తుఁ డండ్రు
రమ్మన్న నాత్మగౌరవ మెఱుంగఁ డటండ్రు
పొమ్మన్న నిది యేప్రభుత్వ మండ్రు
త్వరగఁ దీర్పియ్య నిదానమే లే దండ్రు
జాగు సేసిన మాకు జావి దండు
అడిగిన విచ్చిన నవివేకి యితఁ డండు
రీయనిచో లోభి యీతఁ డండ్రు
గీ. ప్రజల మెప్పించి పాలింప బ్రహ్మకైన
వశము కాదిందులకు సహవాస మయ్యె
నవనిలోనఁ బ్రజాప్రభుత్వైకబుద్ధి
కలిగె గోర్చుట్టుపైన రోకంటిపోటు. 10
ఉ. కాలము మాఱిపోయె ఋషి
కల్పితశాస్త్రము లెల్ల వ్రేల్మిడిన్
వ్రేలుపఁగాఁబడెన్ సకల
వేదములుం జెడె ధర్మమార్గముల్
మూలలలోన డాఁగెను ద
పోమహిమల్ వెస ద్రుంగె నిష్ఠలుం
జాల వినీతిఁ గ్రుంగె నిఁక
సాగుట యెట్లొకొ రాజకార్యముల్. 11
ఉ. ఐనను బుద్ధిమంతు లగు నస్మదమాత్యులుఁ గార్యదర్శులా
స్థానసుధీజనుల్ గలసి సమ్మతిఁ జేయుసహాయసంపదం
బూని ప్రభుత్వధర్మముడి వ్రాఁచరించెద మాదిధర్మసం
స్థానము మాకుఁ గేశవుఁడు దైవము సర్వము నిర్వహింపఁగన్.

సీ. మెదడెల్ల నీ రామ § మేరయే లేనట్టి
రాజకార్యములభా § రంబుకతన
వ్యాయామరహితమై § యవయవంబులు పశ
వర్తులు గాక చే § డ్పడఁ దొడంగ
విశ్రాంతి యెఱుఁగమి § వివిధసౌఖ్యంబుల
విసువును నరుచియు § వెగటుఁ దోఁచె
విధి విరామము లేక § విన్నపంబులు సేయు
ప్రజయం దనాదర § భావ మెసఁగె
గీ. నిందులకుఁ దోడు వేసవి § యెండ లిపుడు
మండుచున్నవి రవులు పం § డ్రెండుగురును
లేఁచి యొక్కట మింటఁ దీం § డ్రించినారు
కానిచో నిట్టియూష్మతై § క్ష్ణ్యంబు కలదె.

సీ. వేండ్రానఁ బ్రతిలేని § పిడుగులలోహంబు
పొడఁపుది కన్నుకొల్మిఁ § బొదివి పెట్టి
శేషాహిచర్మభ § స్త్రిక లెస్సగా నూఁది
ప్రథమాద్రి కరువుగాఁ § బట్టి పోసి
ద్రాఘిష్ఠగగనశ § తఘ్నిలో దట్టించి
సకలకాండంబు భ § స్మంబు సేయఁ
గాలరాక్షసుఁడు దీర్ఘ § క్రోధమూర్తియై
ప్రేల్చినాఁ డదె వచ్చెఁ § బెద్దగుండు
గీ. దాన వెడలినసర్వ § దహ్యమాన
సప్తజిహ్వాగ్రవిషశిఖా § జాలజాత
తాపతప్తంబు లైనస § త్త్వంబు లెల్లఁ
జేతనాచేతనాజ్ఞాన § జాత మయ్యె.

క. ఇట్టియసహ్యాకరం బగు
వెట్టియు మదిలోనివెట్ట । వెరవుమెయిఁ బోఁ
గొట్టఁగ నుపాయ మిం ది
ప్పట్టునఁ జూపెట్టుపుణ్య।వంతుఁడు కలఁడే. 15

చ. అనివినయంబుదోఁపఁ బ్రభు।వాఁడెడుపల్కులు సావధానులై
వినుసభవారిలోనియొక । పెగ్గడ లేచి జోహా రొనర్చి యి
ట్లనియె నృపాల ధర్మముల।యందు నృపాలకధర్మమే తపో
ధనులుమహోత్తమంబయిన।ధర్మముగావిధియించి రిద్ధరన్.

సీ. బలవంతుఁ డగువాఁడు । బలహీను నొంపఁగాఁ
ప్రభువు లేకున్న నె।వ్వండు కాచు
జారచోరాదిదు।ష్కర్ములు బాధింపఁ
ప్రభువు లేకున్న నె।వ్వండు మాన్చు
వ్యవహారమిషఁ జేసి । వర్తకుల్ వంచింపఁ
ప్రభువు లేకున్న నె।వ్వండు దీర్చుఁ
గష్టార్జితధనాది।కస్వముల్ సెడిచోఁ
ప్రభువు లేకున్న నె।వ్వండు ప్రోచుఁ

గీ. ప్రభువు లేకున్నఁ గర్షకుల్ । వర్తకులును
బ్రాహ్మణుల్ పెరవృత్తుల।వారు నెట్లు
స్వార్థముల నెల్లఁ గాచుకోఁ । జాలువారు
ప్రాణమే కద ధరకు భూ।పాలకుండు. 17

మ. అదియే రాజ్యము వారెపో ప్రజలు ధ
ర్మాత్ముండు భూపాలుఁ డె
య్యది పాలించునో యెవ్వ రట్టివిభు న
త్యాసక్తి సేవింతురో

యదియుఁ వారటు కానిచో నది యర
ణ్యంబయ్యెడుఁ వాఁడు దు
ర్మదపంచాస్యతరక్షుకప్రముఖతి
ర్యక్సత్త్వముల్ భూవరా. 18

ఉ. అన్నిమతంబులుం దనవిధియట్లుగఁ జూచుచు వృత్తులెల్ల న
భ్యున్నతిఁ గాంచి దేశమున కున్నతసంపద దేర ధర్మని
ష్పన్నత నప్రమత్తుఁ డయి సర్వజనాదరణీయపద్ధతిం
జెన్నగ రాజ్యమేలునృపశేఖరుఁడాభగవంతుఁడేయగున్. 19

గీ. మీరు సెల విచ్చినట్లు భూభారవహన
మధికకష్టతరంబు దా నయ్యె రాజు
విసువు గల్గినవేళ వివిధవినోద
కలితుఁ డయి చిత్త మిగురొత్తఁ గ్రాలవలయు. 20

గీ. విద్య విశ్రాంతి యిడు విప్రవితతి కెల్ల
ద్రవ్య మొడఁగూర్చు దానిఁ గిరాటతతికి
నవరజులు పొందుదు రది సస్యములవలనఁ
గాని రాజులవిశ్రాంతికథలు వేఱు. 21

సీ. ఒక్కొక్కతఱి గాయకోత్తమగానసు
ధాసారముల నోలలాడుకతన
నొక్కొక్కవేళ రంగభోగనృత్యకళాత
రంగమాలికల మునుంగుకతన
నొక్కొక్కయెడఁ గవీంద్రోదారకవితార
సాయనంబును జూఱలాడుకతన
నొక్కొక్కసారి మహోత్సాహజనకని
జోదంతములు విని యుబ్బుకతన

గీ. నొక్కపక్షి వేఁట ద్యూత మొక్కొక్కయెడను
దవ్వులుకలేమునఁ జిత్తానఁ దవిలి యున్న
యుత్తలంబును బోఁద్రోయు టురవు పతికిఁ
గాని యెందేనిఁ దీఱనికాంక్ష తగదు. 22

చ. అలమట చెంది యున్న హృద
యంబు శరీరము రెండునున్ మృగ
వ్యాలలితక్షేలనంబున ని
వారితజాడ్యభరంబులై కడుం
జెలఁగు వసంతుఁ డిందులకు
సేవకునట్లు సపర్య సేయుఁ గో
యిలలు తలారులై యనున
యించెడు వింటివె భూపచంద్రమా. 23

సీ. కారువానలు కావు కమ్మవిల్తునివింటి
వలనఁ దొలంగుపుష్పములు కాని
యెండవేండ్రము కాదు మృగలాంఛనునినిండు
వెన్నెల యెసకొల్పువెట్ట కాని
పికభాషితము గాదు వేల్పుఁబడంతుల
గౌరికల్యాణసంగతులు కాని
యళిఝంకృతులు కావు యతులు వాయించు
భవ్యాతూర్యములనిస్వనము కాని
గీ. యన్నియును మీకు భావికల్యాణసూచ
కములు కన్పడె సమయధర్మములమిషను
విజయలక్ష్మీసమాశ్లేషవిభవకలిత
లలితపద మబ్బు మీకు నిరలాతలేశ. 24

చ. పిలిచినఁ బల్కు బెబ్బులులు
పిల్వకయే చనుదెంచుఁ గాఱుపో
తుల తెగ మందమందలుగఁ
ద్రోవలు కట్టి తోలంగ వేకలం
బులు తెగఁ గ్రొవ్వి గ్రుడ్డెలుఁగు
మూఁకలు నెందును దామె యై పొలం
బులఁ జరియించు భూపకుల
భూషణ యీతటి లెస్స వేఁటకున్. 25

ఉ. మున్ను ప్రతాపరుద్రుఁడు ప్ర
భుత్వము సేసినచోటు బుద్ధిసం
పన్నుఁ డమాత్యశేఖరుఁడు
మంత్రియుగంధరుఁ డున్నచోటు న
భ్యున్నతి నాంధ్రభూమి వాఁగ
డొందినచోటును నోరుగల్లు నా
సన్నుతి గన్నచోటది ప్ర
శస్తము మీమృగయాప్రసక్తికిన్. 26

చ. ఇరువదిక్రోసు లేఁగిన మ
హీవర మొల్లనుపల్లె యుండుఁ గాఁ
పురముగఁ దానిచుట్టు మృగ
ముల్ దెగఁ గ్రొవ్వి చరించుఁ గాన ద
త్పరిసరమందునే మన మ
వశ్యము నిల్చిన వేఁట లెస్సగా
జరుగును కాన వేగ దగు
సన్నహనంబున కాన తీయుఁడీ. 27

చ. మన కనుకూలుఁ డైనయజ
మానుఁడు మాన్యుఁడు బాదుషాహి మ
న్ననఁ బరమాన యిచ్చెను ఘ
నం బగుమీమరియాదపొంటెఁ ద
ద్వనమున వేఁట సేయ నర
వాయి యిఁకేటికి వేగ మంచి దా
దినమును జూచి సైనము వి
ధింపుఁడు మీకు జయంబు చేకుఱున్. 28

మ. అని యాఖేటవిహారయత్నమున కా
త్మామాత్యులం దొక్కరుం
డనుకూలంబుగ నిట్లు చెప్పుటయు రా
జాయుక్తియుక్తోక్తి క
త్యనుమోదించుచు రాజకార్య మనివా
ర్యప్రక్రియం దీర్చ నే
ర్చినమంత్రిజ్ఞుని రాజధాని నియమిం
చెం గార్యనిర్వృత్తికిన్. 29

ఉ. అంతట సాగె వేఁటకు న
హర్నిశముల్ దుది లేక నాకప
ర్యంతముఁ గ్రాలునిచ్చెనలు
నంతకు మించినయుయ్యెలల్ దిశా
ప్రాంతము లాకళించువల
లంతకు మీఱునురుల్ మహోగ్రకా
లాంతకసామ్యలుబ్ధకచ
యంబును గూర్చుమహాప్రయత్నముల్. 30

సీ. మోటుబం డ్లెఱుఁగని మొప్పెమూఁకల కెల్ల
మోటారుబం డ్లెక్కి మఱియు రేఖ
రైలుపే రెఱుఁగని దాభ్భల కలస్వప
లెక్కి గర్వించు నదృష్ట రేఖ
యంబలే యెఱుఁగని యన్నాతురుల కెల్ల
మృదుమధురాన్నముల్ మెసవు రేఖ
గడ్డియూ పెఱుఁగని యెడ్డెజంతువులకు
లడ్డుమేవాల్ మేయు దొడ్డ రేఖ

గీ. మంచినీరే యెఱుఁగని మందులకును
కలరుసోడాలలో మున్గు గట్టి రేఖ
బయలు వెట్టె సీతారామ పార్థివేంద్రుఁ
డసదృశాఖేటఖేలనా వ్యాజమునను. 31

సీ. స్నానశాలలును భోజనశాలలును బాక
శాలలు శీతోప చారయోగ్య
శాలలు శయనార్హ శాలలు విశ్రామ
శాలలు పరిచర శాలలు హయ
శాలలును శతాంగ శాలలు నాటక
శాలలు దీపికా జాలయంత్ర
శాలలు భండార శాలలు సైనిక
శాలలుం వివిధవి శాలశాల

గీ. లందఱకు వారివారియో గ్యతనుబట్టి
విడుదు లేర్పడ్డె వర్తక వితతి వచ్చె
మొల్గుప్రభ హెచ్చె గద్వాల భూమిపాలు
నసదృశాఖేటఖేలనా వ్యాజమునను. 32

సీ. గుఱ్ఱాలబండ్లు నేఽనుగులు లొట్టియలు నెడ్ల
బండ్లును మేనాలు ఽ బరువుకచ్చ
డంబులు మఱి వేసఽడంబులు రేకలాల్
చకడాలు జట్కాలు ఽ స్వారిబండ్లు
బైస్కులుల్ ట్రైసికులుల్ ఽ బస్సులు మోటారు
కార్లును మొగలాయిఽతేర్లఁ బల్ల
కీలు టాంజాను హౌఽదాలు నంబారీలు
నను పెక్కుపేర్లఁ బేఽర్కొనినవాహ

గీ. నములపై వచ్చి డిగియె నఽసంతములుగ
సాధనోత్కరసామగ్రిఽసంచయంబు
భటవితానముఁ బరివారఽపటలి భూమి
యీనినట్లయ్యె శ్రీహరీ ఽ యేమి చెప్ప.

సీ. రోల్డుప్పు స్లీవ్సు షఽర్టును వేసి మోఁకాళ్లు
దిగనిబ్రీచస్సు బంఽధించి కట్టి
గడ్డాన బిగిఁచినఽకాకిహ్యాటును బెట్టి
హోసులపై బూట్సుఽ లుంచి కట్టి
మోయలేనితుపాకిఽమోపు మూఁపునఁ బెట్టి
కందగడ్డమొగంబుఽ గంటు వెట్టి
యఱగొఱిగిన మీస ఽ లెఱడా లెసంగఁగా
నచ్చంపుదొరగారు ఽ వచ్చినట్లు

గీ. నగవు నగినప్డు దెసలు వఽణంకుచుండఁ
దుఱక మింగ్లీషుఁ దెనుఁగు సంఽకరము గన్పిన
వాగ్విడంబన మొప్పఁగా ఽ వచ్చి చేరె
నొక్కసరదారు చూపఱ ఽ యులికిపడఁగ.

శా. బాజాల్ మ్రోయఁగ వచ్చెఁ దేరుపయి గో
పాల్పేటసర్దారుఁ డ
ప్పాజీ కీ డయినట్టిబుద్ధిబలసం
పన్నుండు శూరుండు న
వ్యాజోదారపరాక్రముండు నరసిం
హారెడ్డి యాఖేటవి
భ్రాజత్కౌతుకలంపటుం డగుచు శ
స్త్రప్రౌఢి దీపింపఁగన్. 35

శా. తిమ్మారెడ్డియు శేషరెడ్డి యనుభ్రా
తృద్వంద్వ ముద్వేలశౌ
ర్యమ్మాకారముఁ దాల్చెనో యనఁగ శ
స్త్రప్రౌఢి మీఱంగ వై
శమ్మేతెంచిరి పెండ్లివిందులకుఁ బి
ల్వంబడ్డచుట్టాలభో
గమ్ముల్ సూపుచు మందహాసకళికా
క్రాంతాననాంభోజు లై. 36

. మఱియు నాత్మకూరుముఖాసాదారుండగు ధర్మారెడ్డిదేశపాం డ్యుండును, దాలూకాదారుండగు నుబేదుల్లాసాహేబును నాబకారీమొహ్తెతుమీఁమగు రంగారెడ్డియు మఱియు నితరసరదారులును వారివారిదళంబులతో నచ్చటచ్చట గుమిగూడి ప్రభునెదుర్కొని స్వాగతం బొసంగుసంబరంబున ననేకమంగళవాద్యంబులతో నెదురువేచియుండిరి. ఈమృగయావిహారవీక్షాకౌతుకంబునఁ జనుదెంచి యితర మిత్ర బంధుజ

నంబును నిండుముదంబునఁ బ్రభురాక యెప్పుడెప్పు డ
నిరీక్షించు చుండి రంత.

శా. సారోదారపరాక్రమార్యముఁడు రా
జా రామచంద్రక్షమా
ధౌరంధుర్యుఁడు మేనబావ తనయో
ద్దం బ్రీతిఁ గూర్చుండి కాం
తారావాసమహోగ్రసత్త్వచయత
త్త్వంబుల్ ప్రసంగింప సీ
తారామావనిపాలుఁడుర్ డిగియె నం
తర్ వైభవోపేతుఁడై. 38

సీ. ఎత్తి యుంచినవిచ్చుకత్తులచకచకల్
దనబింబకాంతుల నినుమడింప
రౌతులసన్నఁ గరాళించుహయహేష
తనవాహతతికిఁ బ్రోత్సాహ మొసఁగ
నాతతకరికరోద్ధూతశీకరములు
తనసారథికిఁ జల్లఁదనముఁ గూర్ప
వామలోచనలనివాళిపళ్లెర మాత్త
రాజ్య మేకైకచక్రంబు సేయ
గీ. జనులు పతి కిడ్డస్వాగతోత్సవము తనకు
నింత యుపకార మొదఁగూర్చునే యటంచు
మెచ్చి తనవేంద్రమును విరమించి యేఁగె
మిహిరుఁ డపరమహీధ్రసమీపమునకు. 39

మ. అపు డధ్వారచితశ్రమాపనయయోగ్యస్నానపానాదనా
ద్యుపచారక్రియ లెల్లఁదీర్చికొని రాజోత్తంసుఁడుర్ బంధుమి

త్రిపరివారముహృద్యవాద్యముఖసద్యఃప్రాప్తలీలావినో
దపరిశ్రాంతిఁ జెలంగఁదోఁచెమసుధాధాముండుప్రాగ్దిక్కునన్.

మ. నను దోషాకరుఁ జేసి పాంథజనమన్యాయంబుగాదూఱు లే
మినిమిత్తంబు ప్రదోషహేతువది యేమీయీగురుశ్శుక్రప్రసౌ
మ్యనిమందుంగుజరాహుకేతువులవాజ్ఞాలంబుతోడన్ విమ
ర్శనసేయుండని నిల్చెఁగట్టెదుటఁ దారాభర్త భూభర్తకున్.

ఉ. ఈపని యిప్డు కాదు పదియేనుదినంబులమీఁద వెండియుం
జూపుము సాక్షివర్గమని చోద్యముగా శయనంబు సేరె క్షో
ణీపతి, యంత ఖిన్నుఁడయి నీరజవైరి నిరాశమోమునం
దోఁపఁగఁబశ్చిమంబరిగెఁ దోడన వెల్వెలఁబాఱెఁదారకల్.

సీ. ప్రజలార గద్వాలపార్థివేంద్రుఁడు మేలు
కొనియె సందర్శనమునకు రండు
సురలార మీరు మీకఱవు తీఱఁగ మంచి
భక్ష్యభోజ్యములు సాపడఁగ రండు
పుండరీకములార పురి మీ రొనర్చిన
పాపముల్ పరువుగాఁ బండె రండు
బీదసాదలు మీరు బిగిసినపొట్టలు
ప్రిద్దుంగఁ దినవచ్చు వేగ రండు

రండు రండోయి రండు బిరాన లెండు
నిండు మీనిండుకోర్కులు నేఁడ టంచుఁ
గూయఁదొడఁగెను గాఁపిండ్లకొప్ప లెక్క
యందఱు వినంగఁ బురిఁ జరణాయుధములు.

ఉ. అంతటఁ దెల్లవాఱెఁ బ్రజలందఱు మేల్కొని రంత మేదినీ
కాంతుఁడు లేచి నీస్మరణ గ్రాలఁగ నిత్యవిధిప్రకాండ మ
త్యంతదృఢప్రయత్నుఁడయి సాంతముగా నెఱవేర్చి క్షేమవృ
త్తాంతపురస్సరంబుగ యథావిధి నందఱఁ దేల్చెనాదృతిన్.

సీ. పాళెంబులోనఁ గావలసినసామగ్రి
సముదాయమును గూర్చుజతనమునకుఁ
బోతులు కట్టి బెబ్బులులు చొప్పడి యొప్పు
నెలవులు కనిపెట్టి తెలుపుటకును
తెరువులు కట్టి బిత్తరిజంతువులు మాటు
సూటిగాఁ జేరంగఁ జోపుటకును
నిచ్చెనల్ గూర్చి బంధించి మ్రాఁకులమీఁద
మంచె లుయ్యెలలు కట్టించుటకును

గీ. వేఱువేఱుగ సరదార్ల వేఁటగిరుల
మంచియనుభవ మున్న యామ్లాజనముల
మేటిసాహసికులను నేమించె ఱేఁడు
నాఁడు జరిగెడువేఁటసన్నాహమునకు. 45

శా. మధ్యాహ్నోచితనిత్యకృత్యచయముల్ కృత్వా దేవసంతర్పణల్
విధ్యుక్తంబుగఁ దీర్చి తుష్టిఁగని యుర్వీభర్త యంతర్దివా
కోధ్యాతవ్యభవత్పదాబ్జయుగళీగుంజద్ద్విరేఫాయితా
త్మాధ్యానుండయి వేఁటకై వెడలె నుద్యచ్ఛస్త్రసన్నద్ధుఁడై.

సీ. నిడుదకొమ్మలు సాఁచి నిక్కి పూవింటివా
నికిఁ బూలగుత్తు లీనేర్చుమ్రాఁకు
లామ్రాఁకులకు విరహాఁపుబాధ వారింపఁ
గాఁగిట బిగియించి క్రాలులతలు

నాలతావితతికి నాశ్రయం బొడఁగూర్చి
పొంగారువల్లీకుడుంగచయము
నాకుడుంగములఁ బుష్పాస్త్రసంగరలీల
లలవరించుకొనువన్యయువమిథున
గీ. మామిథునమున కలమట నపనయించి
యమితవిశ్రాంతి యిచ్చుజలాశయముల
తీరములఁ గల్గి యొప్పుకాంతారభూమి
విభుఁడు విహరించి విహరించి వేఁటతమిని. 47
చ. వకుళ రసాల బిల్వ వటపాటల చందన కర్ణికార నిం
బక కరవీర విద్రుమ తమాల కపిత్థ శమీ కదంబ చం
పక పన సామ్ల పూగ శతపర్వ మధూక విభీతి కామ్ర కిం
శుక కురువింద నాకులికశోణముఖద్రు వికీర్యమాణ మై. 48
శా. ఘోరం బై బహుళాంధకారనిబిడక్షోణీగుహాక్రాంత ది
గ్వారం బై వనసూకరోన్నమితజంబాలావృతాసార కా
సారం బై భయకృన్నృగాదన మహాసత్త్వోత్కరాజస్రసం
చారం బై వివిధోగ్రజంతుకులగర్జాత్రస్తపర్జన్య మై. 49
క. అంచెల్ల యనెడునడవి స
మంచితగతిఁ జేరి యచట నాత్మప్రజలం
గాంచి విశేషము లే మన
నించుక శిరములను వాంచి యిట్లని రెలమిన్. 50
ఉ. దేవర యాలకింపుఁడు మ
ద్దించి నెమి శ్ళలఁ గూయఁ జొచ్చె; నా
క్రేవల నండె యున్నది, య
రిందమ, వ్యాఘ్రము, రాత్రి పోతు నం

దే వధియించెఁ గూళ మొక,
మింతియు నిశ్చయ; మట్లు గాన మీ
రీవిటపాగ్రసీమ వసి
యింపుడు బెబ్బులి వచ్చు నింతలోన్

మ. అని నిశ్రేణికఁ జూపి వేఁడిన మహా
హ్లాదంబుతో నెక్కి య
జ్జనపాలాగ్రణి తూర్పుకొండ రవియో
జం బొల్చెఁ, దద్భూరుహా
గ్రనివేశంబునఁ దత్సమీపమును జే
రఁగ వచ్చి కూర్చుండె నా
య్యెనఁ దద్భావుక రామచంద్రనృపశీ
తాంశుం డనూనప్రభన్.

మ. అనుకూలం బగుభంగి నిప్పగిది వీ
రాగ్రేసరుం డైన య
జ్జనపాలుండు సభావుకుం డగుచు వా
స్తవ్యస్త్రశస్త్రాళిసం
జనితోత్సాహుఁడు బాహుదర్పబలవి
స్తారుండు నై మాగ్రిమా
టున శార్దూలవిపాటనక్రియకు నా
టోపించి యున్నంతటన్.

ఉ. తక్కినవారు వారి కుచి
తం బగురీతిని జుట్టుముట్టునుం
బ్రక్కల నున్నప్రాఁకుగమిఁ
బ్రాఁకి నిశాతకృపాణపాణు లై

దిక్కుల నిక్కుచుఁ మృగది
దృక్షు, మహోత్కలికాంతరంగ స
మ్యక్కలితాంతరంగు లయి
మాటులు కాచిరి పోటుమానినుల్. 54

ఉ. నేను నిరాయుధుండ నయి
నీపదపద్మము లొండు దక్క నెం
దేనియు దిక్కు గానక య
ట్లే యొకపల్లకి యుంటఁ జూచి నీ
వే ననుఁ గాచినాఁడ వని
యేడ్తెరఁ జొచ్చి కవాటపఙ్క్తి శీ
ఘ్రాన బిగించి దక్కె నిఁకఁ
బ్రాణము లంచటు సూచుచుండఁగన్. 55

చ. పదినిముసంబు లేనిఁ గడ
వంబడ; దే మికఁ జెప్పువాఁడ! నా
యెదుటన నిల్చె నూఱడుగు
లేనియు దూరము లేక వ్యాఘ్రము, మ
య్యది మొగ మెత్తుసొంపు, మఱి
యాడెడునింపును, జొకల్చించి వెం
పొదవఁ జరించు తెంపు, మది
నుత్సవ మెచ్చుగ మచ్చుఁ గొల్పుచున్. 56

సీ. కప్పు దీర్చినసోఁగకన్నులు నిండారఁ
దెఱచి యొక్కొక్కసారి దెసలు సూచు
గుండ్రంపుమొగము దిగ్గున నెత్తి తెల్లని
సటల నొక్కొక్కసారి జడియఁ జఱచు

ఉ. ఇవ్విధ మైనచోఁ బులి జ
యించుట సాధ్యము కాదు; వేయువా
రెవ్వరొ నాకుఁ గొంతదడ
విచ్చి పదంపడి వేయు టొప్పు; నిం
కివ్విధి యాచరించునది
యెల్లరు రేపటినుండి; యంచు న
ప్డవ్వసుధావరుండు దివి
యం బనిచెం దనవీడు సెచ్చెరన్.

చ. ప్రథమదినప్రయత్న మొక
భంగిఁ జనెం గద చింత యేల నీ
ప్రథ కనుకూల మైనటు ధ్రు
వంబుగ నెల్లి జయంబు గల్గు; మ
త్కథితవచఃప్రమాణము వి
ధాయక మంచు నెఱుంగఁ జెప్పి స
త్పృథమున భానుఁ డస్తగిరి
వంకకు వ్రాలెఁ బ్రశాంతమూర్తి యై.

సీ. నవనీతరుచులు గన్నడ సేయువలిపెంపు
గరగరగా గరాకట్టుతోడఁ
బసుపుఁబచ్చనిచీనిపట్టుపైఠాణంపు
సొగసంచుసరిగకంచుకముతోడ
దోరదోరని కుసుంబారంగుపస మించు
పైఁటవేసినవల్లెవాటుతోడఁ
బాటలీప్రసవసంబంధిమాలాజాల
లలితోరువక్షఃస్థలంబుతోడ

గీ. వఱలుసంధ్యావధూటి గద్యాలవిభుని
కారతి యిడఁగఁ బసిఁడిపళ్యంబు పూని
వచ్చి నిల్చినభంగి భాస్వంతుబింబ
కలిత మై యొప్పె నపరదిగ్భాగ మపుడు. 66

సీ. యామ్యదిఙ్ముఖభైరవాననవిన్యస్త
కాష్ఠోజ్జ్వలద్దీపికాయుగంబొ
సంధ్యావివాహావసరసమావేశిత
భారయష్టిస్వర్ణభాండయుగమొ
భర్గసేవావేశపరచండచండీశ
తాండవప్రోచితకాంస్యతాళయుగమొ
భాస్కరశశిభూవిభాగపరిష్కార
పరికరాయతతులాపాత్రయుగమొ

గీ. యనఁగఁ బూర్వాపరాశలయందుఁ బొలిచె
నిందుబింబంబు నినబింబ మింతలోన
నొకటి యెగఁబ్రాఁకె, డిగఁగ్రుంగె నొకటి, కాల
శకట మొరగాలుపడె ననుశంక దోఁప. 67

చ. దివిసినవీడు నప్పుడరు
దెంచి సుఖంబున వీడు సేరి, రా
త్రివిధులు తీర్చి, లెస్స నిదు
రించెను; భూవరుఁడున్ యథోచిత
వ్యవహితవర్తనాదికము
లందు నిశీథముఁ బుచ్చె; నిట్టు ల
ద్దివసముఁ దీ[illegible] రాత్రియు గ
తించెను దెల్లగఁ దెల్లవాఱుచున్. 68

సీ. స్వర్ణదీక్షేత్రసంస్మరణపూర్వకముగా
స్వచ్ఛోదకముల మజ్జనము సేసి
కేశవనిర్మలాంఘ్రిధ్యానధీయుక్తి
మంత్రసంపూతనామంబు దిద్ది
నిజగృహాదేశికానీతవిష్ణుపదాబ్జ
విమలతీర్థంబులు స్వీకరించి
ధరణీసురవ్రాతదత్తమంత్రాక్షతల్
సవినయభక్తి శీర్షమునఁ దాల్చి
గీ. శాకసూపాజ్యభక్ష్యభోజ్యములు హేమ
భాజనోపాహితములు సాపడి విభుండు
కొలువుకూటంబు సేరి మిత్రులును, బందు
గులును, నధికారులును గొల్వఁ గొలువు తీర్చె. 69

వ. ఇట్లు జగదేకసుందరం బగుసభామందిరంబున దేవమంత్రిం
బోలుమంత్రులునుఁ, గవిం బోలుకవులును, లోకబంధుం
బోలుబంధువులునుఁ, గైరవమిత్రుం బోలుమిత్రులును,
బలసి కొలువ మహేంద్రుచందంబున మహీంద్రుం డొప్పు
చున్నంత నానాఁటివేఁటకయి తగునవరణలు సేయఁ బని
గొన్నసరదారులును, మృగయులును మరలి వచ్చి సార్వ
భౌముం డగుతెలుంగునఁ గాంచి కేల్దోయి యౌదల
ఘటియించి నమ్రులై యిట్లనిరి. 70

శా. దేవా! దేవరపంపునం జని, వనీ
దిక్కోణముల్ సొచ్చి, స
త్త్వావాసంబులు గాంచి, వానిని నిరా
యాసంబుగా వేయఁగా

తావుల్ సేసి సమస్తముం దమకు వే
డ్కన్ విన్నవింపన్ భవ
త్సేవాధుర్యుల మేఁగుదెంచితిమి పృ
థ్వీకాంత! యాలింపుమా. 71

సీ. రామప్పపేర విరాజిల్లు నొక తటా
కం బుండు రెండు క్రోశంబులందు
దాని కుత్తరదిశ దట్టమై యొకకోన
కలదు నానాజంతునిలయ మగుచు
నాకోనగడుమ ఘోరాకార శార్దూల
మొకటి నరామిష మొకఁడు దక్క
నితరంబు నొల్లని; దింపుతో వసియించు
చున్నది సంసారయుక్త మగుచు
గీ. దానివలనిభయంబునఁ దల్లడిలుచుఁ
గాఁపుప్రజ సేద్యమే మాని కంట వత్తిఁ
బెట్టుకొని యాంధ్ర బిడ్డల విడక కాచు
కొనుచు నున్నారు కూటికిఁ గొదవపడుచు. 72

క. తీంద్రించి వ్యాఘ్రము మడవిం
గోంద్రించినఁ జాలుఁ బ్రజలగుండెలు నీ రై
వేంద్రానఁ గరఁగు మీ రీ
జీంద్రంబును నేఁడె తొలఁగఁ జేయుఁడు దేవా. 73

ఉ. మాటలచేతఁ గార్యములు,
మంత్రములన్ ఫలముల్ లభించునే?
వేఁటకు దండిమానిసులు
వేలకొలందిగ వచ్చి పోయి, రే

ప్రేటును లక్ష్యపెట్టక చ
రించెడు మాటుల మాటు సేసి యా
మోటుమొకంబు; దానిని స
మూలము నంపి యశంబు పొందుమా. 74

సీ. చెట్టుచెట్టును బరీక్షించి పంచాణంబు
వారు మాటులు కట్టినారు దేవ !
గొందుగొందులును గన్గొని వేఁటబోయులు
దారుల నరికట్టినారు రాజ !
మూలమూలలు లెస్స పుణికి బెస్తలు వలల్
నాణెంబుగాఁ బన్నినాడు ఱేఁడ !
సందుసందులు చోపి జంతువుల్ పఱవ స
ర్దారులు వేచియున్నారు సామి !
గీ. కాళ్ళు మ్రొక్కెద మయ్య వేగాన లెండు
తేగు కట్టాయితం బయ్యె దివ్య మయిన
శకునములు దీర్చుచున్నవి బాగు వలదు
పులులు వడు నేఁడు నిక్కంబు భూపతిలక. 75

* * *

స్రగ్ధర. అని వ్యాఘ్రాఖేటనవ్యాసహసకలచరితం
బంతయుం దెల్పఁగా స
జ్జనపాలుం డంత సంతోషభరవికసిత
స్వాంతుఁడై లేచి దీనా
వనదీక్షుం డైన మై సత్వరితగతి వస
ప్రాంతముం జేరె నుద్య

ద్ఘనమేఘధ్వానధీధిక్కారణచణాశతాం
గస్వనం బుప్పతిల్లన్. 77

సీ. కోఁతకు సిద్ధ మై కొల్లగాఁ బండిన
పరిపరివిధముల వరిపొలములు
నాపొలంబులలోన నతినిర్మలంబుగాఁ
బ్రవహించుచున్నట్టి పంటకాల్వ
లాకాలువలగట్ల యందు లెస్సగ మేసి
బలుపుమై పన్నుండు పసులమంద
లామందలను గాయు చచ్చటచ్చట సర
సాలఁ దేలెడు గోపబాలికలును

గీ. చుట్టుముట్టులుఁ బెక్కు క్రోసులకొలంది
గలిగి కాఁపులపాలిటి కామధేను
వనఁగ నెందును దఱుగని యట్టినీళ్ళ
లొప్ప వెలయుచునుండు రామప్ప చెఱువు. 78

గీ. గట్టులే చుట్టుఁగట్టలు గాఁగఁ గ్రాలు
నాచెఱువు దాఁటి యటువైపు నందు నున్న
బుడపలకు మధ్యభాగంబు గడచి గండ్ల
రూఢపథమున డంయమారూఢుఁ డగుచు. 79

చ. మనుజవిభుం డరణ్యము క్ర
మంబునఁ జొచ్చి చనం జనన్ మృగా
దనములు భల్లుకంబులును
దర్పితదంష్ట్రిచయంబునున్ లులా
యనికర మంతకంతకు భ
యావహ మై కడు సంచరించు గా

నన మతిగాఢ మై యటఁ గ
నంబడె ఘోరతమఃప్రకీర్ణ మై.

గీ. దాని టొకటొంకు లేక భూధవుఁడు సొచ్చి
మృగయు లచ్చట నొకమానికమీఁదఁ దనకు
నేర్పఱిచి యున్నగద్దియ నెక్కి నాల్గు
దెసలుఁ గన్గొని యుల్లాస మెసక మెసఁగ. ౬

క. తమ్ములను బంధుహితబృం
దమ్ములనుం దనకు నమ్మకత మ్మగుతరుజా
తమ్ముల నునిచినపలుచం
దమ్ములనెలవులకు నతిముదమ్మునఁ బనిచెన్. 8

చ. పనిచిన వారు వారికయి
పన్నినమాటులు సొచ్చి సజ్జశ
స్త్రనికర మొప్పుచుండఁ గనుఁ
బ్రామక యుండిరి చూచు చిట్టు ల
జ్జనపతి సర్వసన్నహన
సంకలితుం డయి సన్న సేయుడున్
జని రటు వేఁటకాండ్రు వన
సత్త్వములం బురికొల్పి చోపఁగాన్. 83

చ. జగములు తల్లడిల్లఁ బరు
షధ్వనిఁ గో యని కూయుకూఁతలన్
నగములు తూఁటు వో నటు ఘ
నంబుగ మోఁదెడుడప్పుమ్రోఁతలన్
మృగయులు డొంక లంటి బెద
రించుచుఁ గోలల వ్రేయువ్రేఁతలన్

దెగఁబడి జంతువుల్ సెదరి
దిక్కులఁ బాఱెను గాందిశీక మై. 84

చ. కలుగులు దూఱి పోవునవి
కంపలు తెంపున దాఁటునవ్వియున్
బిలబిలఁ బాఱి వచ్చునవి
బెగ్గిలి దిక్కులు సూచునవ్వియున్
దొలఁగి చరించునవ్వియును
దుండఱికంబున ఱొప్పునవ్వియున్
జెలఁగి మృగంబు లయ్యెడవిఁ
జిందఱవందఱ యయ్యె సందడిన్. 85

వ. అంత.

శా. సారించున్ వెస డించుఁ గార్ముకము ల
క్ష్యంబుం బరీక్షించుఁ గాం
తారాభ్యంతరసీమఁ జూడ్కి యిడి చి
త్రంబుల్ విలోకించు నే
దారిన్ వచ్చునొ వ్యాఘ్ర మంచు మదిఁ జో
ద్యం బొప్ప యోజించు ని
ట్లారాజన్యశశాంకుఁ డుండ వినఁగా
నయ్యెన్ మయూరధ్వనుల్. 86

సీ. ఆరీతిఁ గర్ణరసాయనంబుగ షడ్జ
మశ్రుతి కెలుఁగులు § మంజులగతిఁ
గలిపి పాడెడునీల§కంఠంబులవిరావ
మాలించి నృపుఁ డది § యరుగుదెంచు

దెసఁ జూడ్కిఁ బఱపి యద్దెసఁ గాంచె నల్లని
మోములునుం జుట్టుముట్టుఁ దెల్ల
గడ్డముల్ నిడుదతోఁకలు గల్గి యెగురుచు
వచ్చుచున్నట్టిప్లవంగసేన;

గీ. దానివెను దన్ని చిత్రచిత్రముగ వచ్చె
గునిసి యాడుచుఁ గొన్ని యెగురుచుఁ గొన్ని
నెమిళు లతిరమ్యవర్ణపింఛములతోడఁ
జూచువారికి మిక్కిలి చోద్య మెసఁగ. 8

గీ. వ్యాఘ్రరాజున కిది సేన యనెడువారు,
వచ్చు నామాట వినుఁ డని పలుకువారు,
ప్రేలకుఁడు వచ్చె నని హెచ్చరించువారు,
నగుచుఁ బరిచరు లలవాలుసా రగుచు నుండ. 8

సీ. వన మెల్లఁ గలఁచువిప్లవముచేఁ జెడినట్టి
గాఢనిద్రాబద్ధకంబు గొంత,
రాతిరి మెసవినపోతుమాంసము పొట్ట
మందగించుటఁ గల్గుమగత కొంత,
పన్నుంటచే వసపడక సాగమిఁ గాళ్ళ
నడవనీయనికారణంబు కొంత,
పండ్లలో నిఱికినపలలంబు విద్రిచిన
రాకకుఁ బొడముచిరాకు కొంత

గీ. సహజమైనట్టితనరాజసంబుఁ బెంప
రాజఠీవి యెసంగ వ్యాఘ్రంబు నడచె
నడుగులో నడ్గు వెట్టుచు నావులించు
చాత్మ వెగ టేచి చిఱ్ఱుము ఱ్ఱాడుచుండ. 8

గీ. ఇట్లు నెమిళులు కూచి వాకొయించుచుండఁ
బ్లవగసేన యరబ్బులకొపగిది ముందు
వక్రవాచావిహారతకొత్వరత నడువ
వచ్చెఁ బులిరాజు ప్రాఁతనకొబాబుపగిది. 90

గీ. వచ్చి ప్రభునకు డాపలికొప్రక్క నున్న
తెఱపివనమునఁ దచ్చాడి కొ తిరిగి ముంద
అడుగు వెట్టినయంతలో కొ నవనిభర్త
బారు సవరించి విడిచెఁ దుకొపాకిగుండు. 91

చ. వలపలిడొక్క చీల్చి, బల
వంతముగా జఠరంబు సొచ్చి, ప్రే
గుల నొకకుప్పఁ జేసి, బలు
గుం డది బెబ్బులి బిల్కుమార్చె; తె
ప్పలు వెస వ్రాలునంతట నె,
బాపురె! దాని ప్రభావముఁ గాంచి మహీ,
తలవరులత్యభేదనము,
పాండితి, యెట్టిదో కాని కేశవా! 92

గీ. మొదటిదెబ్బకె యొకమూల్గు కొ మూల్గి యొకము
మ్మొగ్గ వేసినచందాన కొ ముందల యొడి
చాఁపకట్టుగఁ బడె రామకొచంద్రనృపుఁడు
రెండవది యేయుఁ డని తీవకొరించె నంత. 93

ఉ. నమ్మఁగరాదు బెబ్బులిగు
ణంబిఁక బావసిఫార సేల వ్య
ర్థమ్ముగఁ జేయు టంచు భిదు
రప్రతిమ మ్మగుబారుఁ జేర్చి తీ

ద్రమ్ముగ వేసె రెండవది
"వ ద్దిఁక వ ద్దిఁకఁ జచ్చె" నంచు వృ
క్షమ్ములమీఁదనుండి సహ
జన్ములు మిత్త్రులు నార్చుచుండఁగన్. 9

శా. ఆయార్పుల్ వన మంతయుం గలఁగఁ జే
యం జూచి తద్వ్యాఘ్రరా
డ్జాయాపత్యయుగంబు నాసరస ని
చ్చన్ వచ్చుచున్నట్టి; వీ
చాయన్ వీడి మఱొక్కదిక్కున నదృ
శ్యం బయ్యె మంత్రించిన
ట్లాయుర్దాయము కల్గియుండ నవి యే
లా వచ్చు నీజాడకున్. 9

సీ. వ్యాఘ్రరాజం బిటు ♦ వధియింపఁబడుటయుఁ
దత్కళేబరమును బుక్తిద్వయంబు
నట్లగుటయును మహారాజు తిలకించి
యానాఁటి కిఁక వేట ♦ యంత మైన
దిగ నెంచి మాటలు ♦ దిగ నియమించిన
దిగినవారును నింక ♦ దిగెడువారు
నగుచుండ రివ్వన ♦ నరుదెంచె నరిముటి
కోదమబెబ్బులి ♦ యొండు గోండ్రు మనుచుఁ

గీ. గన్ను లవి గావు విస్ఫులింగములు గాని
బొబ్బ లవి గావు పిడుగులదెబ్బ గాని
సటలు కా వవి కాలపాశములు కాని
మృత్యువే కాని యది యొక్కమెకము కాదు. 96

గీ. తండ్రి వధియింపఁబడినవిరోధంబు సూచి,
తల్లియును దమ్ములును జన్నరోదారి సూచి,
పట్టఁగా రానికోపంబు రో ప్రజ్వరిల్ల,
నొక్కమంటగ మండె నరోయ్యుగ్రమృగము. 97

వ. గొలుసులు కట్టి పెట్టియును,
గొట్టియుఁ, దిట్టియు, బాధ వెట్టియున్,
వలచినతిండి పెట్ట కుప
వాసము పెట్టియు, నిన్నపంజరం
బులఁ జెఱపెట్టి యున్నపులి
మోమును జూచిన గొప్ప కాదు, వి
చ్చలవిడి కానలోఁ దిరుగు
జంతువుఁ జూచినఁ దెల్ల మయ్యెడున్. 98

చ. వనమున, నందులోనఁ బరి
పంథిమృగాకుల ఘోరమధ్యకా
ననమున, రేఁపఁబడ్డపులి
నాడెము, కన్నులఁ జూచి కాని, వ
ర్ణనముల బోధ కాఁగలదె?
ప్రౌఢకవీంద్రుఁడె చెప్పె నేనియున్;
వనజదళాక్షు! నీ వెఱుఁగ
వా? పులిచేఁతలు దాని క్రౌర్యమున్. 99

చ. ఘననిబిడప్రకోపజన
కం బగుతండ్రివధక్రమంబు, నా
చినరుష, వహ్నిమాడ్కి ముఖ
సీమ వెలుంగఁగ, రప్పురప్పునా

ధ్వని యతిభీతిఁ గొల్ప, బహు
ఘాటి, హుటాహుటి, వ్యాఘ్రశాబకం,
బనుపమవిక్రమంబున వి
హారము సేసెఁ జలంబు పేర్కొనన్. 1

చ. తెఱచినచోటఁ బెన్నురుగు
తెట్టులు తెట్టులు రాల, నేచి, బి
ట్టుఱుముచుఁ, జెట్టుచెట్టును ర
యోద్ధతి రొప్పుచు, నీరమీరముల్
చెఱుచుచు, డొంకడొంకలును
జీల్చుచు, వ్యాఘ్రకిశోర మావనిం
దిరిగెఁ బిశాచి పూనినదొ
దీనికి నాఁ బ్రజ శంక సేయఁగన్. 1

ఉ. చిక్కిన నొక్క ప్రేటున నె
చీల్చి గుటుక్కని మ్రింగుకాంక్ష, న
ల్దిక్కులఁ జేరెముల్ పఱచి,
దీవన మొప్పు, నృపాలుమాటుది
క్కక్కడ మైనథాటిఁ గల
యం బడవచ్చెడువ్యాఘ్రపోతముం,
బ్రక్కన చూచి ముష్టిపలి
వంశకరీరము వేసె నుద్ధతిన్. 1

శా. ఆ ప్రేటుం గొని లెక్క సేయ కది క్రో
ధాభీలగర్జార్భటీ
ప్రావృట్కాలఘనాఘనస్తనిత మై,
బాధోజ్జ్వలద్దీపికా



35. దాన శాంతించి కన్నులు౯ దాఁచుకొనుచుఁ
జేయుఁ డెద్దేని నింకనాఁ౯ చేష్ట దక్కె,
జనయిత ఋణంబుదీరె నేఁట౯ డనుచు దీర్ఘ
నిద్ర నిద్రించెఁ బులిపిల్ల౯ కావ్ర మిఁగి.

క్షోపహితాసనంబు డిగె
నుద్ధతి మాని పరున్నదీర్ఘని
ద్రాపర మైనవ్యాఘ్రమును,
దచ్చిశువుల్ వెఱఁగంది చూడఁగన్. 107

సీ. సంతోషభరితులై సహజన్ములే తేరఁ
జిఱునవ్వుతో వారిఁ జేరఁదీసి,
సార్థక మాయె మాశ్రమ మంచు బేదులా
సాహేబు రాఁ దనసరసఁ జేర్చి,
నిండె మాకోర్కులు నేఁ డంచు వచ్చురం
గారెడ్డికిఁ గరలాఘువ మొసంగి,
యత్యాప్తితో నృసింహారెడ్డి యరుదేర
నాయనతోఁ బరిహాస మాడి,

గీ. నగుచు వచ్చులతూన్నరెడ్డి మిగులఁ బొగడి,
రామచంద్రనృపాలు మర్యాద సేసి,
చిత్రచిత్రంబులుగను తస్వీర్లు తీయఁ
జేసి, భూపాలకుం డాజ్ఞ సేసె నిట్లు. 108

క. పుడమికి రాజెట్టులో యీ
యడవికి నివి యట్లు గాన నామర్యాదల్
నడపవలెఁ గాని వీనిం
జెడఁజూచుట రాజవిధినిషిద్ధము కాదే? 109

ఉ. ఏనుఁగుమీఁద, వీనిని స
మాహితవైభవ మొప్పఁ బెట్టి, స
మ్మానన మెలర్ప, ఢోలకధ
మామికధక్కహుడుక్కఢంఢమ



37. యే,
న్గనుగయిసేసి దానిపయి గొబ్బునబెబ్బులు లుంచి తూర్య ని,
స్వనములు మిన్నుముట్టఁగ స వారుల వీడు మరల్చి రేపునన్.

ధ్వానసమగ్రపౌరజన
తానినుతోత్సవభాసమానసం
ధానముతోడఁ జేకొని చ
నం దగు వీటికిఁ బుష్పవాటికిన్. 110

చ. అని సెల విచ్చునంతటనె,
యయ్యెడ, నయ్యెడ నున్నయాత్మకూ
రనుపుర మేలుమేలుమరి
యాదహాజీరుఁడు తెచ్చి యున్నయే
న్గును గయిసేసి, దానిపయి
గొబ్బున బెబ్బులు లుంచి, తూర్యని
స్వనములు మిన్ను ముట్టఁగ స
వారులు వీడు మరల్చి రేపునన్. 111

ఉ. "చెప్పితి నిన్న యే జయము
సేకుఱు నేఁ డని నీకుఁ, జెప్పిన
ట్లిప్పుడు సెల్లెఁ జెల్లియును
నించుక యేనిఁ గృతజ్ఞతావిధుల్
చొప్పడఁ బల్కరించ విది
చోద్యము రాజులనీతి" యంచు నే
ర్పొప్పఁగఁ బల్కి పశ్చిమమ
హోదధి భానుఁడు సేరె నంతటన్. 112

చ. "స్థిరమతి స్వీయధర్మము ప్ర
తిష్ఠిత మానటు వ్యాఘ్రరాజు నీ
వరుస బహూకరించుపరి
పాటి మెఱింగియుఁ, గర్మసాక్షి భూ

వరు నుఱి కిట్టు లాడఁ దగ
వా?" యని మేఘుఁ డమోఘధర్మత
త్వరతఁ దుషారవృష్టి నృపు
పైఁ గురిసెన్; ఘనమార్గగామి యై. 113

ఉ. అంత ననంతవైభవస
మగ్రమహోత్సవలీలఁ దేలి, భూ
కాంతుఁడు సర్వసైనికని
కాయముతో శిబిరంబు సేరి, సా
మంతసహోదరాప్తగురు
మంత్రిపురోహితబంధుభృత్యకా
ర్తాంతికవార్తవాహజన
తాసుఖగోష్ఠి యొనంగు చున్నెడన్. 114

ఉ. "పెంచినలేడిపిల్ల కిటు
భీతి దొలంగఁగఁ జేసి మేలు కా
వించితి వయ్య, జానపద
బృందము సంతస మందె నయ్య, శి
క్షించితి వయ్య బెబ్బులుల,
సేమ మొసంగితి వయ్య", యంచు దీ
వించుచు వచ్చినట్లు ప్రభ
వించె సుధాకరమూర్తి తూర్పునన్. 115

సీ. పేర్వాసిగాఁ గాందవికు లొనర్చినమంచి
షాడబోపేతభోజ్యములవలనఁ,
బరిమళద్రవ్యసంభరిత మై గుమగుమ
లాడుకప్రంపువీడ్యములవలన,

గాయనగాయనీకకమనీయగాంధర్వ
రమ్యనాట్యప్రచారములవలనఁ,
బండితకవిసార్వభౌమవాచాప్రౌఢిఁ
గండళించెడుప్రసంగములవలన,
గీ. నిండి నిబిరీస మయినచంద్రికలవలన,
లలితమలయానిలప్రచాలనమువలనఁ,
గలితశయ్యోపధానభోగములవలన,
రాత్రి చనె రాజునకుఁ బ్రజాత్రాతమునకు. 116

చ. "చెదరినజంతువుల్ మరలఁ
జేరి యరణ్యమునందు నిర్భయం
బొదవఁగ సంచరించుటకు
నొక్కటి రెండు దినంబు లుండి యా
పిదపఁ బునఃప్రయత్నమును
వీలుగఁ జేయుద మింతలోన నా
ల్గుదెసలఁ బోతులం బనిచి
కొం" డని భూవరుఁ డాన తిచ్చినన్. 117

శా. "అల్లారే! యిది మంచిమాట వహవా !
అచ్ఛా!! సలా" మంచు బే
దుల్లాసాహెబు మెచ్చుకొం చితరయో
ధుల్ దోడ్పడన్ మ్లేచ్ఛవా
కల్లోలుం డయి, వెంటనే యరిగి, రం
గారెడ్డితోఁ జేరి, గా
ఢోల్లాసంబున ముందుకార్యమున కు
ద్యోగించె, నత్యాస్థతోన్. 118

గీ. దిన మొకటి యేఁగె, రెండవదినము సనియె,
మఱియుఁ దార్తీయదినమును నరిగె, నెట్టి
వింతవార్తలు లేవాయె, నంత నాల్గ
వదివసము వచ్చెఁ, వచ్చెఁ, బ్రభాతవేళ. 119

సీ. "ఉపమావు టీ కాపియును రోటిబిస్కత్తు
లఁట!" యిది యెచటియాహారమొకొ?
"కప్పు సాసరు ప్లేటు కమలాంగులఁట"! వింత
బాస యిదేనాటిబాసయొక్కొ?
"పంట్లాము బూట్సు షేర్వాని టోపీలంట!"
తెలియ వి దెచటిముస్తీబులొక్కొ?
తలలు బోడులు జుత్తుపిలకలే కనరావు
వీ రేవిలాతులవారలొక్కొ?

గీ. భరతఖండంబొ? కాదొక్కొ? మఱచినాఁడ,
నను చనూరుఁడు దృఢనిశ్చయంబు సేసి
కొనఁగ డాకంటు నిడినదుర్భిణి యనంగఁ,
బొడుపుగుబ్బలిఁ దొలితొలిప్రొద్దు పొడిచె. 120

గీ. పుడమిగొల్లది నభ మనుముదవుఁ దెచ్చి,
పొడుపుగుబ్బలిలేదూడ విడిచి, ప్రొద్దు
పొదుఁగుఁ బిదికిననురుగువెంపొదవుపాల
దార లివి నా మయూఖకందళము లెసఁగె. 121

గీ. ప్రాచిఁ బొడిచెడుప్రొద్దుతో లేచి, ప్రాఁచి
పనులు దీర్చెడునవరజపద్మముఖుల
చేతిగాజులయులివులచేత లేచి
పాఁడిపసువులు చేఁపె నంభారవముల. 12

గీ. పడఁతు లొసఁగిన చలిదియం బళ్ళు ద్రావి,
కాఁడిమోఁకులు మూఁపులఁ గ్రాలఁ, బనులఁ
జిల్లకోలలఁ దడవుచుఁ, జేలవంక,
సాఁగి నడచిరి కాఁపుసంసారు లపుడు. 123

గీ. ఒడిసెలలు ద్రిప్పు చొయ్యార మొఱవు నెఱప,
నెత్తుమంచెలపై నెక్కి యెలుఁగు లెత్తి,
శాలికాపాలికాబాలికాళి పాడు
పాట లామ్రేడితంబులై పరఁగె దెసల. 124

సీ. చంపకమాలికాసౌరభ్యభరిత మై,
చంచరీకావళీస్థగిత మగుచు;
వనమయూరవిచిత్రవర్ణసంకీర్ణ మై,
యాత్తభుజంగప్రయాత మగుచు;
శార్దూలవృత్తప్రచారదంతురిత మై,
హరిణీవిహారయోగ్యంబు నగుచు;
మత్తేభగౌరవమాన్య మై, మంజులో
త్పలమధుమాధురీభవ్య మగుచు;
గీ. శిబిర మొప్పారెఁ, గౌముదీశేష మయ్యు;
భవ్యమలయానిలాంచత్ప్రభాత మగుచు,
నుదయరాగంబు నుదయరాగోత్థగీత
బోధితాఖిలకవిరాజపుంజితముగ. 125

మ. భవపాథోధికిఁ బోత మై, బహుసుఖా
వాసంబు నై, యబ్జసం
భవముఖ్యామరసేవ్య మై, తనరుయు
ష్మత్సత్కథల్, గాయకుల్

శ్రవణానందముగాఁ బఠింప విని, కృ
ష్ణా! శ్రీహరీ! లోకబాం
ధవ! మాం పాహి యటంచు మేలుకొనె, మూ
ర్ధన్యుండు శ్రద్ధాళుఁడై. 126

సీ. సక్రమంబుగ స్నానజపతపోదేవభూ
దేవసేవావిధుల్ దీర్చి, వీట
నందఱ సేమంబు లరసి, యెల్లరకామి
తంబు లెల్ల యథోచితముగ నొసఁగి,
బందుగుల్ గలసి సాబంతిగా బోసేసి,
సేవకు లొసఁగుముస్తీబు దాల్చి,
హెగ్గడికత్తియ యిచ్చువీడ్యము వేసి,
రతనాలకత్తి కరమునఁ బట్టి,

గీ. చోబుదార్లు నకీబు లస్తోకలీలఁ
బ్రబలభయదార్భటుల బరాబరులు దెల్ప,
రాజపంచాననుఁడు, 'మహారాజబిరుదు'
సార్థకంబుగ వచ్చె, నాస్థానమునకు. 127

గీ. వచ్చి "యేమయ్యె మనవేఁటవార్త," యనుడు;
సాగి నిలచి యుబేదులాసాహెబప్పు,
డచట నున్నట్టికర్షకు నభిముఖునిఁగఁ
జేయ, నతఁ డిట్టు లనియె నాక్షితివరునకు. 128

సీ. "ఏమి సెప్పుదు సామి యిల్లు పొల్లుగఁ జేసి
యేనూర్లకుం గొన్నయెద్దుఁ గొట్టె,
మొన్న మొన్నె యొక్కముదుసలికరణంబు
బండిపై నేఁగుచోఁ బట్టి మ్రింగె,

బోగఁపుదానియూఁకబోతు బూతమువంటి
దానిఁ బెల్లేసి హతంబుసేసె,
నూరిలో నింకను నున్నట్టికాఁపుల
కాఁడియె డ్లెన్నేనిఁ గాసిసేసె,

గీ. సాఁగనీదయ్యా! దారి, పిసాసమట్లు,
మెకము గాదయ్యా, యది మాకు మిత్తి గాని,
దేవరా! దానిఁ జంపినఁ దీఱు మాకుఁ
గస్తి యంతయుఁ బున్నెంబు కలుగు మీకు.'' 129

మ. అని దీనుం డయి కాఁపు వల్కుటయుఁ, "గ
ట్టా! యిట్టియిక్కట్టు వ
చ్చెనె? మీ కాభయ మింక నేల? చని వి
చ్ఛేదంబు గావింతు నీ
దిన మాఘాతుకజాతి'' నంచు, నపుడే
తే రెక్కి ప్రైనంబు సే
సిన, సర్దారులు వేఁటకాండ్రును సము
త్సేకంబు దీపింపఁ గాన్. 130

చ. తమతమవారితోఁ గలసి,
తత్క్షణమే పురి కొక్కకోసుదూ
రమున, నెసంగు దట్టపుట
రణ్యమునం, బులి వచ్చుత్రోవ, వృ
క్షముపయి, మా టమర్చి పతి
జాడ నిరీక్షణ సేయుచోఁ, శతాం
గముపయి వచ్చి మాటును స
కార్ముకుఁడై విభుఁ డెక్కెఁ జెచ్చెరన్. 131

సీ. జ్యేష్ఠభావుకుఁడు రాజేశ్వరరాయప్ప
ధీవల్లభుండు హంసవీరుఁ డతఁడు,
తత్సోదరుఁడు రాణిసేదళవాయి రామచం
ద్రాహ్వయుం డతఁ డసహాయశూరుఁ,
డాప్తమిత్రుఁడు నృసింహారెడ్డి మంచిప
రాక్రమశాలి దోర్బలయుతుండు,
ప్రబలబలుండు ధర్మారెడ్డిదేశపాం
డ్యుఁడు మృగవ్యాసక్తి యున్నవాఁడు,
గీ. వీర లందఱు భూవరు వెంట వచ్చి,
వారివారికి నేర్పడ్డ భూరుహముల
మాటులందు వసించి, యాఖేటసక్త
చిత్తులై యుండి రంత భ్రాజిష్ణు లగుచు. 132

క. తమ్ముఁడు శేషారెడ్డియుఁ
దిమ్మారెడ్డియును వారితేరులపై శీ
ఘ్రమ్మున నరుదెంచి వికా
సమ్మెసలా రెడుముఖాంబుజాతమ్ములతోన్. 133

క. ఆదాపుననే యొండొక
పాదపమున నధివసించి వఱలిరి; తాలూ
కాదారుఁడు సర్దారుఁడు
బేదులసాహేబు వచ్చి వీ డంతయునున్. 134

ఉ. "సాహస మొప్ప నందఱు వసా
రయి యుండుఁ" డ టంచు, సాటి, తా
నోహరిసాహరిన్ మృగయు
లుద్ధతి ముందు చనంగ, వారి కు

త్సాహముఁ బెంచుచుం, దవిలి
సత్త్వములన్ వెసఁ జోఁప లుబ్ధసం
దోహముఁ జూచి, "వేగమ ప
దుం" డని, వారికిఁ జేయి వీచినన్. 135

క. గొల్లున నభోంతరాళము
భిల్లకభయకృన్నినాదపిహితం బయ్యెన్,
భల్లుకముఖమృగచేతో
భల్లంబులపగిదిఁ బటుహాఝాంకృతు లెసఁగెన్. 136

సీ. మత్తశుండాలశుంభద్బృంహితార్భటీ
పిండితం బయ్యె భూమండలంబు,
ఘోరతుపాకికాగోళకోత్థవిరావ
ఖండితం బయ్యె బ్రహ్మాండవితతి,
పటహతమ్మటముఖ్యవాద్యఝాంకారపి
చండ మాయెను వియద్భాండకుహర,
మాటవికోగ్రోద్భటాట్టహాసధ్వాన
హిండితం బయ్యె దిక్కాండ మెల్లఁ,
గీ. గొండలును గుండులును గుండపిండి యయ్యె,
నీఱములుఁ దీరములు చూరుచూరులయ్యెఁ,
బరవలును దెరువులుఁ బటాపంచ లయ్యె,
నల్లకల్లోల మయ్యెఁ బేరడవి యెల్ల. 137

చ. కలుగులు డొంకలుం బొదలు
కందరముల్ మొదలైనయున్కిప
ట్టులు దిగనాడి, వే పఱచెఁ,
డోకులుటోకులుగా, పఱళ్ళు, జిం

కలు, కడఁజుల్, సివంగులును,
గాఁజెనుపోతులు, దుప్పు, లేదుఁబం
దులు, మనుఁబోతు, లెల్గులును,
దోడెలులుం, జిఱుతల్, వరాహముల్. 138

చ. హరిణముఁ గాంచి చిందుగఁ భ
యానఁ బలాయన మాట, నక్కపో
తరసి తరతుకంబు వెగ
డందుట, బెబ్బులి దుప్పి నూచి వే
పఱచుట, కాఱుపిల్లిఁ గని
పంది యదావద లౌట, యెన్నఁ డెం
దెఱుఁగని వైపరీత్యములు
దృక్పథగోచర మయ్యె, నావనిన్. 139

క. అఱవఱలును, దుత్తుమురులు,
ముఱియలుముఱియలును, ముక్కముక్కలు, చిద్రుపల్,
పఱియలుపఱియలు, నై వెం
పఱయెం, భేరడవి వేఁటనయఱిముఱికతనన్. 140

సీ. ఈహాళాహళి యొకయింతనయేనిఁ జెవులఁ
బెట్ట కాచండచండకం బట్టె సోలి
లెస్స నిద్రించినిద్రించి లేచెఁ గొసకుఁ
బర్యుషితమాంసభక్షణవాంఛఁ జేసి. 141

సీ. ఒడలు జాడించి, లేచి, దవుడలు డులిపి,
నిక్కి, నీలిగి, తలయును నిడుదతోఁక
సాఁచి, యుజ్జృంత లూఁగి, మీసాలు నోరు
దుడిచికొని యావులించుచు వెడలె నొకము. 142

సీ. త్రుప్పు డంతయును బొత్తుగ రాలి వెలిసిన
చారలు గలమేనిచాయతోడ,
నరులనంజుళ్ళ నంతము లేక తినుటచే
వాట మేదినబోసినోటితోడ,
వంచనచే జంతువర్గంబు హింసింప
మగతన మఱినట్టిమొగముతోడఁ,
బాపఁపుసరకుకావడి మోసిమోసి యా
ర్జించి పెంచినజబ్బచేవతోడ,
గీ. వంకచాటున కలవాటుపడినముచ్చు
పగిది నేమంబు లేనియడుగులతోడ,
నటమటించుచు విచ్చేసె వ్యాఘ్రరాజు,
చెంగుచెంగున నాఖేటరంగమునకు. 143

సీ. త్రాగుడు మఱిగి నిందాపాత్రుఁ డై పాన
భవన మేఁగెడుపాఱువానిపగిది,
నన్యాంగనాలింగనాసక్తిఁ దలఁకొని
బయలుదేఱినరాచవానిభంగిఁ,
గూటసాక్ష్యము కొని కొంపలు దీయ నా
స్థాన మేఁగెడుబచ్చువానిపోల్కి,
స్వామ్యర్థ మెగఁబెట్టి స్వగృహంబు నించి వి
శ్వాస మేదినకాపువానిరీతిఁ,
గీ. గనఁబడియుఁ గానకుండ దుర్గంధ మెనసి,
మాఱువేసంబుతోఁ జాటుమాటు వడుచు,
దొంగచూపులు, ధూర్తత్వదోషగరిమ,
బయలువడ వచ్చె, వచ్చె, మువ్వన్నెమెకము. 144

ఉ. వచ్చిన యాపులిం గని తు
        పాకులు బారులు సేసి యుండఁగన్,
హెచ్చరి కొప్ప నొండొరువు
        లేయుటకుం దటి సూచు చుండఁగాఁ,
గ్రచ్చఱ భూమిపాలుఁ డొడి
        కంబున వేసెఁ దుపాకి, దానిగుం
డచ్చుగ దానిడొక్క వల
        యాకృతిఁ జొచ్చెఁ, గఠోరతాంకృతిన్. 1

గీ. దానఁ దత్క్షణ మది చావ | ఁదగిన దయ్యు,
మొండిప్రాణం బగుట రెండు | మూఁడు బార,
లవలకున్ దాఁటి, నిలువెత్తు | చవుకళించి,
యెగిరిపడి, యీల్గె, ఁదద్బల | మే మొకాని! 14

చ. "జయజయ! రామభూపసుత!
        చాఁగు! బళాబళి! బాపురే! వహ
వ్వా!" యనుప్రశంసనాదము ల
        వారిగ నాలుగుదిక్కులన్ మహో
చ్ఛ్రియముగఁ బర్వె, భూవిభుఁడు
        సంతస మంది, భవత్పదారవిం
దయుగళిసేవ యిందులపు
        నాదిగఁ గైకొనె, నిన్ను నెన్నుచున్. 14

సీ. ఆంధ్రబిడ్డలతోడ | నతినిర్భయంబుగాఁ
        బొదలఁ జరించునిం | పొదవె మాకు,
దేవుఁ డిచ్చినమేఁత | దిని మాకులపతితో
        విహరించుస్వేచ్ఛ ల | భించె మాకుఁ,



48. దానఁదత్‌క్షణమది చావఁదగినదయ్యు, మొండిప్రాణంబగుట రెండు మూఁడుబార లవలకుందాఁటి నిలువెత్తి చవుకళించి, యెగిరిపడి యీలెఁదదల్ల మేమొకాని

గండమూలముల నాఁకలి దీర్చుకొని నెల
వుల సుఖమ్ముగ నుండఁగలిగె మాకు,
నాకలంబులు మేసి యడవిలోఁ బాలకం
దలఁ గూడి నివసింపఁగలిగె మాకు,
మాయుసురు పోసికొని మేనుమఱచి యున్న
క్రూరుఁ డయినట్టి యధికారిఁ గూల్చి మమ్ము
రక్షణము సేసె గద్వాలరాజ టంచుఁ
బొగడె వేనోళ్ళ విభు సాధుమృగము లెల్ల. 150

తనబాగె కాని యితరులబాధ యెఱుంగ
నట్టిరాజును రాజె యనియె శశము,
సాధులయొడలిమాంసముచేత జీవించు
నట్టితోఁడును తోఁడె యనియె లేడి,
పుట్టుట బీదలఁబట్టి చంపుట కను
నట్టిదొర దొరయె యనియె దుప్పి,
తనబలంబు గరీబులను గిట్టుటకె యను
దణి యొక్కదణియె యం చనియె గొఱియ,
పరులకష్టసుఖంబులపాటి యెఱిఁగి
దుష్టులను శిక్షసేయుచు శిష్టరక్ష
ణమునఁ గ్రాలెడుగద్వాలనాథుఁ డవని
నాథుఁ డవుఁ గా కనె మృగగణంబు లెల్ల. 151

శిశువులఁ జంకలం దిడి కృ
షీవలకాంతలు చారునాసికాం
తశయితతర్జనీప్రచురి
తం బగునివ్వెఱ దోఁపఁ జిత్రకా

యశవముఁ జూచి పార్థివుని
రంకుశశౌర్యము మెచ్చి రుల్లల
ద్దశనఘృణీగుణీకృతశి
తచ్ఛవిహాసముఖాంబుజాత లై. 152

శా. ఈమాడ్కిన్ నరుల్ మృగంబులును నెం
తేఁబ్రీతి శ్లాఘింపఁగా
శ్రీమంతుం డుచితానులాపముల వా
రిం దేల్చి యావద్దిశా
క్రామత్తూర్యనినాదముల్ సెలఁగ వ్యా
ఘ్రుం బేనుఁ గెక్కించి య
త్యామోదమ్మున వీటికై వెడలె సై
న్యంబుల్ దనుం గొల్వఁగన్. 153

సీ. మనుజులలో నిట్టిమనుజాశనులు లేరె
మాట లే లని యాడుకొందిఁ రెఁ జెలుత,
పరులబాధలతోడ పని యేమి మాకని
పాటి సేయక కన్నుగీఁటెఁ జిందు,
గివి యన్ని సూచిన నెట్లు మాజీవనం
బనుచుఁ దోఁడేలు తోఁకను విదిర్చె,
బల మున్నవారలే బ్రదుకుట లెస్సంచు
మొగ మెత్తి గట్టిగా మొఱఁగె నక్క,

గీ. అట్టులే యైన మీ కున్న దనుభవంబు
నచిరకాలంబులో నని యరిగె నెల్ల
సాధుమృగములు గద్వాలసార్వభౌమ
నామమంత్రపురశ్చరణమునఁ బొదలి. 154

సీ. ఇనుఁ డనుపేర్వాసి యొనయుటయే కాని
యెట్టిసంస్థాన మే నేలనైతి,
సన్మార్గమును బట్టి సంచరించుటె కాని
సద్రక్షణంబును జరపనైతి,
మందేహరాక్షసు మాఱ్కొనుటే కాని
యీనాఁటికిని సమయింపనైతిఁ,
బుట్టుట మఱియును బొలియుటయే కాని
యేకార్యమును జేసి యెఱుఁగనైతి,
గీ. సార్థకాహ్వయ మొప్ప సంస్థాన మేలి,
సాధురక్షణ దుష్టశిక్షణయుఁ గార్య
కర్తృత యొసంగఁ గ్రాలె నీకర్త యనుచుఁ
జిత్రభానుండు చరమాద్రిఁ జిన్నవోయె. 155

క. పరిపరి వినోదముల సుఖ
కరముగ నారాత్రి యంత గడచనె నతిసుం
దరతరభాస్కరకరనఖ
పరిచితి నని నగుచు నలరెఁ బద్మిను లెలమిన్. 155

మ. ప్రియులుం దాము సుఖోపవిష్టులయి ని
ర్వ్యాలాంగజాతాగమా
ధ్యయనోత్తేజితచిత్తలై యలరుచో
నబ్జప్రియుం డంతరా
యయథాజాతమహాపరాధకలితుం
డై వచ్చె నంచుం గుశే
శయసద్మప్రఘణాళి ఝుమ్ము రనెఁ జం
చచ్చంచరీకావళుల్. 156

ఉ. "అప్పులు తీసికోఁగలిగి
యందలివృద్ధియునేని నీయ వే
మప్ప! సరే యి మైన వ్యవ
హారము లె" ట్లని ఖండితంబుగాఁ
జెప్పెడువార్ధులం గని "ప్ర
చేతసుఁ డిచ్చినయప్డు దీర్తు మీ
యప్పులు పొం"డ టంచు రవి
హాంకృతి వేంద్రడము సూపె నత్తఱిన్. 158

చ. మొదటిదినంబు కన్నొఱఁగి
పోయినబెబ్బులి యేమికారణం
బొదవెనొ కాని చచ్చి పడి
యుండినఁ దెచ్చిరి వేఁటబోయ ల
య్యదియును జేర్చి నాల్గుపులు
లాయెను గావున నూరి కింకఁ బో
వుద మని యాజ్ఞ యిచ్చె నృప
పుంగవుఁడుం బయనంబు సేయుచున్. 159

సీ. ఆత్మకూ రను నూరి కధిపతి దేశపాం
డ్యుఁడు భాగ్యవంతుండు యోగ్యతముఁడు,
మంచి గేస్తుండు ధర్మారెడ్డి గద్వాల
విభునియొద్దకు వచ్చి వినయ మెసఁగఁ,
దనభవనంబు పావనము సేయఁగఁ గోరి
స్వాగతం బిడిన సర్వార్రేమ,
నంగీకరించి సర్వాంగసేనలతోడ
సపరివారంబుగాఁ జని తదీయ

గీ. సురుచిరావాసమునను దద్విరచితోప
చారములఁ దృప్తి వడసి ప్రసన్నుఁ డగుచు
సతనిఁ గొనియాడి విభుఁడు మర్యాద లెసఁగ
వీడుకొని భాగ్యనగరంబు వేడ్కఁ జేరె. 160

సీ. పచ్చకప్రఁపుఁగమ్మపలుకులచలువతోఁ
గడుపుచల్లఁదనంబు కవలు వైవ,
ముక్కుముక్కరముత్తెములపోహణములతో
ముసిముసినవ్వులు ముచ్చటింప,
ముంజేతికంకణంబులచిన్నిరొదలతో
నఱచేతితాళంబు లనుకరింపఁ,
జిబుకంబుఁ జేర్చినచేతిచూపుడువ్రేలు
నద్భుతరసముతో హాస్య మాడ,

గీ. జననియును, రాజ్ఞియును, దనూజాత, భగిని,
వేటకథ లాలకించి నివ్వెఱపడంగ
రాణివాసంబుఁ జేరి నిరంతరాయ
సౌఖ్యములఁ దేలె విభుఁడు విశ్రాంతి యెసఁగ. 161

—•••—✶—•••—

మాలిని. నిరుపమగుణధామా! నిర్మలానందసీమా!
సురపతిముఖదేవస్తోత్రపాత్రప్రభావా!
దురితతిమిరసంఘోత్తుంగదీప్యత్పతంగా!
నరకదమనదక్షా! నాగరాజేంద్రరక్షా! 162

—•••—✶—•••—

మ. ఇది గద్వాలనృపాలచంద్రమృగయా
వృత్తాంతముం దెల్పునో

54 – 1

369 ప్పిద మాచిన్ని తెనుంగుఁగబ్బము, సుధీ
బృందంబు దీనిన్ రసా
స్పద మా నట్ట

ద్భుదయుల్ నన్నుఁ ... గ భాషానిలయమ
ప్రీతాత్ముఁ గావించుతన్. 16

ఆశ్వాసాంతము.

మ. ఇది శ్రీమత్పరదేవతావరకృపా
హేవాకసంలబ్ధభా
స్వదుదంచత్కవితావిభాసురుఁడు గ
ద్వాలక్ష్మాపాలద
త్తదుకూలాదికహేమరత్నమయమా
ద్యద్భూషణోద్భాసి యొ
ప్పిద మానట్లు ప్రభాకరాఖ్యకవి గా
వించెన్ సుహృత్ప్రీతిగాన్.

సమాప్తము.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము
సుల్తాన్ బజార్, హైదరాబాద్.

Printed at the Ananda Press, Madras—1924